www.jananinadam.com
RNI NO:TGTEL/25/A0870
Follow:

# జననినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

## జిల్లా వారిగా విలేకర్లు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ . అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న **జననినాదం** తెలుగు దినపత్రికలో చేయుటకు అను భవం ఉన్న ఆసక్తి గత వారికి అవకాశం కలదు. అన్ని జిల్లా లు,డివిజన్లు, మున్సిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను,

**సంప్రదించాల్సి నెంబర్**

9550100197,9490111460

గురువారం 18-07- 2026
సంపుటి : 2 సంచిక : 80
ఆసిఫాబాద్ Asifabad
హైదరాబాద్ Hyderabad
ఎడిటర్ : జాధవ్ రోహిదాష్
Editor: JADAV ROHIDAS
➤ పేజీలు : 04
➤ వెల: రూ.2.00
Simultaneously published from
, Asifabad, Karimnagar, Adilabad ,
www.jananinadam.com



## ఈ నెల 20న క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఎల్ఐజీ ఇళ్లకు శ్రీకారం

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్ 15:** హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని నిరుపేద కుటుంబాలకు దశల వారీగా లక్ష ఎల్ఐజీ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ నెల 20న ఈ పథకాన్ని ప్రారంభిస్తామని మంత్రి వెల్లడించారు. ఈ పథకంపై మంత్రి సమీక్ష నిర్వహించారు. విధివిధానాలు, అర్హతలు, దరఖాస్తులు, అమలు విధానం ప్రకటిస్తాం. తొలిదశలో నియోజకవర్గానికి 500-1000 వరకు ఎల్ఐజీ ఫ్లాట్లు. సైబరాబాద్, మల్కాజ్‌గిరి కార్పొరేషన్లలో స్థలాలు గుర్తించాం. 3 రోజుల్లో ఫ్లాట్ల విస్తీర్ణం, డిజైన్లను ప్రకటిస్తాంఅని వెల్లడించారు.




## పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు సంబంధించి తొందర్లోనే శుభవార్త

### ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ 15:** పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు సంబంధించి తొందర్లోనే శుభవార్త వినబోతున్నట్టు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చెప్పారు. ఈ ప్రాజెక్టు కింద 90 టీఎంసీల నీటి వినియోగానికి కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలను ఒప్పించి అనుమతులు సాధించే దిశగా ముందుకు వెళుతున్నట్టు ప్రకటించారు. డిండి ప్రాజెక్టుకు సంబంధించి 30 టీఎంసీల నీటి కేటాయింపులపైన కూడా సంప్రదింపులు కొనసాగుతున్నాయని వెల్లడించారు.మహబూబ్‌నగర్ జిల్లా దివిటిపల్లిలో అమర రాజా గిగా కారిడార్‌లో స్థాపించిన కస్టమర్ క్వాలిఫికేషన్ ప్లాంట్ (అఖిఖ) తయారీ యూనిట్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "కృష్ణా పరివాహక ప్రాంతంలో నిర్మాణ దశలో ఉన్న దిండి, పాలమూరు రంగారెడ్డి, కల్వకుర్తి, బీమా నెట్టెంపాడు, కోయిల్ సాగర్, ఆర్డీఎస్ ప్రాజెక్టులను పూర్తి చేసుకోవడానికి,



2వ పేజీలో...

## అమెరికాలో టైమ్ సవరణ విధానానికి చెక్ ...

- బిల్లును ఆమోదించిన ప్రతినిధుల సభ

**వాషింగ్టన్,జూలై15:** ఏటా రెండుసార్లు గడియారాల్లో సమయాన్ని మార్చే విధానానికి స్వస్తి పలికేందుకు అమెరికా ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. 'డేలైట్ సేవింగ్ టైమ్'ను ఏడాది పొడవునా శాశ్వతం చేయడం కోసం ప్రవేశపెట్టిన 'సన్షన్ ప్రొటెక్షన్ యాక్ట్' బిల్లుకు అక్కడి ప్రతినిధుల సభఆమోదం తెలిపింది.ప్రతినిధుల సభలో మంగళవారం జరిగిన ఓటింగ్లో 308-117 ఓట్ల భారీ మెజారిటీతో ఈ బిల్లు ఆమోదం పొందింది. ప్రతినిధుల సభలో ఆమోదం పొందిన ఈ బిల్లు అధ్యక్షుడు సంతకం చేస్తే అధికారిక చట్టంగా మారుతుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ బిల్లుకు పూర్తి మద్దతు ప్రకటించారు. తాను అధికారంలోకి వస్తే ఈ గడియారాలు మార్చే విధానాన్ని ముగిస్తానని గతంలోనే ఆయన హామీ ఇచ్చారు.



2వ పేజీలో...

## త్వరలో నామినేటెడ్ పోస్టుల భర్తీ

### టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రకటన

**హైదరాబాద్,జులై 15:** ఈనెలలోనే 50 నామినేటెడ్ పదవు లను భర్తీ చేస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రకటించారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్ చాట్లో మాట్లాడుతూ..గతంలో పనితీరు కనబరిచిన వారిని రెన్యూవల్ చేసే అవకాశం ఉందన్నారు. డీసీసీల పనితీరు బాగోలేకపోతే మార్చే అవకాశం ఉందని వెల్లడించారు. పార్టీ పదవులపై మీనాక్షి నటరాజన్తో చర్చించామని తెలిపారు. రెండు రోజుల్లో సీఎం రేవంత్రెడ్డితో భేటీ అవుతామన్నారు. రెన్యువల్ విషయంలో ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. మండల కమిటీలో డీసీసీల రిపోర్ట్ ఫైనల్ అని స్పష్టం చేశారు. ఎంపీ రేణుకా చౌదరితో మాట్లాడానని మహేశ్ తెలిపారు. 'తాను




## జవహర్ నగర్ డంప్ యార్డ్ బాధితులకు ఎంపి ఈటల సంఘీభావం

2వ పేజీలో...

**సికింద్రాబాద్15:** జవహర్ నగర్ డంప్ యార్డ్ వ్యతిరేక పోరాట అఖిలపక్ష నేతలు, జేఏసీ నాయకులు, స్థానిక ప్రజలు బుధవారం నాడు మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ మర్యాదపూర్వకంగా కలిసారు. జవహర్ నగర్ డంప్ యార్డ్కు వ్యతిరేకంగా తాము చేస్తున్న సుదీర్ఘ ఆందోళనకు పార్టీలకు అతీతంగా నాయకత్వం వహించాలని వారు ఈ సందర్భంగా ఎంపీ ఈటలను కోరారు. 20 ఏళ్లుగా తాము చెత్త కుప్పల మధ్య, కాలుష్య కోరల్లో నరకప్రాయమైన జీవితాన్ని అనుభవిస్తున్నామని స్థానికులు ఎంపీ ఈటల వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుస్థితి నుంచి విముక్తి లభించాలంటే ఈటల రాజేందర్ నాయకత్వమే సరైనదని వారు స్పష్టం చేశారు. ఇటీవల డంప్ యార్డ్కు వ్యతిరేకంగా నిరసనలు తెలిపిన వారిని పోలీసులు అక్రమంగా స్టేషన్లో నిర్బంధించినప్పుడు, ఎంపీ ఈటల



## సీఎం రేవంత్ రెడ్డి ఓటుపై జోరుగా వార్తలు

### రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక ప్రకటన

**హైదరాబాద్ 15:** సీఎం రేవంత్ రెడ్డి ఓటుకు సంబంధించి సోషల్ మీడియాలో వస్తున్న వార్తలపై రాష్ట్ర ఎన్నికల సంఘం ఎట్టకేలకు స్పష్టతనిచ్చింది.రేవంత్ రెడ్డి పేరు ఒకే ఎపిక్ నంబర్‌తో రెండు ఓటర్ జాబితాలలో కనిపించడం కేవలం సాంకేతిక లోపం మాత్రమేనని ఈసీ అధికారులు స్పష్టం చేసింది. ఈ మేరకు ఫ్యాక్ట్ చెక్ తెలంగాణ ఓ అధికారిక ప్రకటనను విడుదల చేసింది.అయితే, రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సార్ ప్రక్రియలో భాగంగా ఇలాంటి డూప్లికేట్ ఎంట్రీలను గుర్తించి, ఓటర్ల జాబితా నుంచి తొలగిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనల మేరకు సంబంధిత జిల్లా ఎన్నికల అధికారి డీఈవో ఈ సాంకేతిక లోపాన్ని సరిచేస్తారని స్పష్టం చేశారు. ఇక ఒకే ఎపిక్ నంబర్ రెండు వేర్వేరు ఓటరు జాబితాల్లో ఉన్నంత మాత్రాన..సదరు వ్యక్తికి రెండు నియోజకవర్గాల్లో ఓటు వేసే హక్కు లేదని ఎన్నికల క్లారిటీ ఇచ్చారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఇలాంటి పొరపాట్లు కామన్ అని వాటన్నింటినీ త్వరలోనే జాబితా నుంచి తొలగిస్తామని రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు పేర్కొన్నారు.



## కరీంనగర్ అభివృద్ధికి కృషి చేస్తా

### సిసి రోడ్డు పనులకు బండి శంకుస్థాపన

**కరీంనగర్,జూలై15:** కరీంనగర్ అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకుని వచ్చేందుకు కృషి చేస్తానని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్ ను మరింతగా అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. నగరంలోని 47వ డివిజన్లో యూడీఎఫ్ నిధులు రూ.50 లక్షలతో చేపట్టనున్న సీసీరోడ్డు పనులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ శంకుస్థాపన చేశారు. అనంతరం 62వ డివిజన్ మంకమ్మతోటలో రూ. 98లక్షల వ్యయంతో చేపట్టనున్న డ్రైనేజీ నిర్మాణ పనులకు మేయర్ శ్రీనివాస్ తో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధే లక్ష్యంగా భాజపా పని చేస్తోందన్నారు. కరీంనగర్ నగరాన్ని ఇంకా అభివృద్ధి చేయాల్సి ఉందని.. మరిన్ని నిధులు తీసుకొచ్చి పనులు పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు.



## ఉత్తర తెలంగాణ పోరాట గడ్డల నుండి కదలివచ్చిన ఉద్యమకారులు

### నిజామాబాద్, కామారెడ్డి, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల ముఖాముఖి విజయవంతం

**హైదరాబాద్ జూలై 15:** తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ (జీవో నెం. 679) అధికారిక నిరంతరాయ షెడ్యూల్ ప్రకారం నేడు అమరవీరుల స్మారక చిహ్నం (అమరదీపం) లో ఉత్తర తెలంగాణ జిల్లాల పరిధిలోని నిజామాబాద్, కామారెడ్డి, నిర్మల్, మరియు ఆదిలాబాద్ జిల్లాల క్షేత్రస్థాయి ఉద్యమకారులతో ముఖాముఖి సమీక్షా సమావేశాన్ని అత్యంత విజయవంతంగా నిర్వహించింది. ఈ ఉన్నత స్థాయి సమావేశంలో కమిటీ చైర్మన్ డాక్టర్ కె. కేశవరావు, సభ్యులు ప్రొఫెసర్ ఎమ్. కోదండరామ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు మోతె శోభన్ రెడ్డి, ఎస్. రాములు నాయక్ తదితరులు స్థాయిలో హాజరై, సుదూర ప్రాంతాల నుండి తరలివచ్చిన పోరాటయోధుల సలహాలను, సూచనలను , నాటి ఉద్యమ ఆధారాలను స్వయంగా పరిశీలించారు.స్వరాష్ట్ర సాధనలో సరిహద్దు జిల్లాలది "కీలక పాత్ర" (ఓజీతీనీతీ ఖీనీశ్రీవ)ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. నిజామాబాద్, కామారెడ్డి, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల ఉద్యమకారులు స్వరాష్ట్ర సాధనలో అత్యంత కీలకమైన పాత్ర (zJrúr Fúle) పోషించారని కొనియాడారు. నాడు వివక్షకు వ్యతిరేకంగా అడవి బిడ్డల నుండి మొదలుకొని పట్టణ శ్రేణుల వరకు, విద్యార్థి లోకం, ఆర్టీసీ, సింగరేణి కార్మికులు సరిహద్దు జిల్లాల్లో రహదారులను స్తంభింపజేసి ఉద్యమాన్ని ఉధృతం చేశారని, ఆనాటి పోరాట పటిమే నేటి స్వరాష్ట్ర ఆవిర్భావానికి బలమైన పునాది అని ప్యానల్ స్పష్టం చేసింది.



## ఎమ్మెల్యేను నిర్బంధించడం దారుణం

### ఇదేనా ప్రజాప్రభుత్వం అంటూ హరీష్ రావు ఫైర్

**హైదరాబాద్,జూలై 15:** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజ కవర్గం వేల్పూర్ లోని తన నివాసంలో ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డిని పోలీసులు నిర్బంధించడాన్ని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని డిప్యూటీ ఎ-లోర్ లీడర్ హరీశ్ రావు తెలిపారు. భీంగల్ మున్సిపాలిటీ అభివృద్ధి, 100 పడకల ఆసుపత్రి నిర్మాణం, ఆర్టీసీ డిపో పునరు ద్ధరణ వంటి ప్రజా సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూ శాంతియుతంగా నిరాహార దీక్ష చేపట్టాలని ప్రశాంత్ రెడ్డి నిర్ణయించుకుంటే? ఆయనను పోలీసులు నిర్బంధించడం రేవంత్ రెడ్డి ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక పాలనకు నిదర్శనమని మండిపడ్డారు. తమది 'ప్రజా ప్రభుత్వం' అని చెప్పుకుంటూ ప్రతిపక్షాన్ని నిర్బంధించడం, పోలీసు రాజ్యాన్ని నడపడం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అలవాటుగా మారిందని హరీశ్రావు విమర్శించారు. హిట్లర్ స్ఫూర్తితో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ అధికార అహంకారంతో వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే ప్రతిపక్ష గొంతులపై అణిచివేత చర్యలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

## పవర్ ప్లాంట్ ఎంప్లాయిస్ నిరసన

**కరీంనగర్,జూలై 15 :** యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లోని కోల్, యాష్ హ్యాండ్లింగ్ విభాగాల నిర్వ హణను ప్రైవేట్ కు కట్టబెట్టే నిర్ణ యాన్ని వ్యతిరేకిస్తూ తెలంగాణ పవర్ పవర్ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం విద్యుత్ ఉద్యోగులు నిరసన తెలిపారు.నల్ల బ్యాడ్జీలు ధరించి కరీంనగర్ సర్కిల్ కార్యాలయం ముందు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గత కొద్ది రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్న మేనేజ్ మెంట్ మొండి వైఖరితో వ్యవహరిస్తూ టెండర్లను రద్దు చేయడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# సర్ ను లైట్ తీసుకుంటే ఓటు గల్లంతే

## కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



**కరీంనగర్15:** సర్ అనేది రాజకీయ కార్యక్రమం కాదు ప్రజాస్వామ్య పరిరక్షణ కార్యక్రమంప్రజాస్వామ్యంలో ఓటే బలమైన ఆయుధం.ఓటే లేకపోతే మీ ప్రశ్నకు ప్రజాస్వామ్య బలం ఎక్కడిదిఆ ఏముందిలే అని నిర్లక్ష్యం చేస్తే ఓటును కోల్పోతారు.యువకులారా సర్ ప్రక్రియలో పాల్గొనండి.మీ కుటుంబ సభ్యుల ఓట్లు పోకుండా చూడండి. బీఎల్ఓ వద్దకు వెళ్లి ఫారమ్ ను అందజేసిన కేంద్ర మంత్రి.సర్ ప్రకియ పురోగతి వివరాలను అడిగి తెలుసుకున్న బండి సంజయ్.కరీంనగర్ లో బండి సంజయ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలంతా తప్పనిసరిగా ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ సర్ ప్రక్రియలో పాల్గొని ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విజ&ఝప్తి చేశారు. సర్ ను లైట్ తీసుకుంటే మీ ఓటు గల్లంతయ్యే ప్రమాదం ఉంది అని హెచ్చరించారు. సర్ ప్రక్రియను ఎవరూ లైట్ తీసుకోవద్దని కోరారు. మీ ఓటును కాపాడుకోండి మీ భవిష్యత్తును తీర్చిదిద్దుకోండి'అని పిలుపునిచ్చారు.

# గుంటూరులో ప్రారంభమైన సిపిఐ రాజకీయ శిక్షణా తరగతులు

## ప్రారంభించిన సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు



**గుంటూరు, 15:** గుంటూరు పట్టణం లోని సిపిఐ కార్యాలయంలోని వీఎస్కే హాలు, మల్లయ్య లింగం భవన్‌లో జూలై 15 నుంచి 17 వరకు సీపీఐ గుంటూరు జిల్లా సమితి సభ్యులు, శాఖ కార్యదర్శులు, ప్రజాసంఘాల బాధ్యుల కోసం మూడు రోజుల రాజకీయ శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. బుధవారం తొలి రోజు సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు ముప్పాళ్ల నాగేశ్వరరావు పాల్గొని శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఒక ప్రత్యేక గుర్తింపు ఉన్న సిపిఐ పార్టీ ప్రజా బలాన్ని సాధించడానికి సైదాంతికంగా, రాజకీయంగా, క్రమశిక్షణ పరంగా ఉన్నత స్థాయిలో నిలబెట్టడానికి రాజకీయ శిక్షణ తరగతులు ఎంతో అవసరమని ముప్పాళ్ళ అన్నారు. నిరంతరం ప్రజలతో మమేకమై సిపిఐ వైపుకి ఆకర్షించడానికి ప్రజలతో నిత్య సంబంధాలు, సైద్ధాంతిక నిబద్ధత, క్రమశిక్షణ అవసరమన్నారు. వాటిని ఈ మూడు రోజులు శిక్షణా తరగతులలో నేర్చుకోవడానికి వచ్చిన గొప్ప అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. అనంతరం మార్క్సిజం అంటే ఏమిటి? అనే అంశాన్ని సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ బి.రామయ్య బోధించారు. ఈ తరగతులకు సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కోట మాల్యాద్రి అధ్యక్షత వహించగా, సిపిఐ నగర కార్యదర్శి ఆకిటి అరుణ్ కుమార్ ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు.

# భూ రీ-సర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి 15:** జిల్లాలో చేపట్టిన భూ రీ-సర్వే ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థికి ప్రాథమిక విద్యా నైపుణ్యాలు అందేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. బు ధవారం మండలంలోని నిమ్మనపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూ రీ-సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం పెద్దపల్లి మండలం నిట్టూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యా బోధన, ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ కార్యక్రమం అమలును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, భూ రీ-సర్వే ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అత్యంత జాగ్రత్తతో పనులు చేపట్టాలని సూచించారు. ప్రతి సర్వే నంబర్‌ను వరుస క్రమంలో ఖచ్చితంగా నమోదు చేయాలని, రికార్డులు పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయి పరిశీలన నిర్వహించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా భూ రీ-సర్వే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం నిట్టూరు గ్రామంలోని పాఠశాలలను తనిఖీ చేసిన కలెక్టర్, ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం అమలుపై ఆరా తీశారు. ప్రతి విద్యార్థికి ప్రాథమిక విద్యా నైపుణ్యాలు తప్పనిసరిగా అందేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థులకు అన్ని సబ్జెక్టులపై మంచి అవగాహన కల్పించాలని, విద్యా ప్రణాళిక ప్రకారం సిలబస్‌ను పూర్తి చేయాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతతో ఉండేలా నిరంతరం పర్యవేక్షించాలని, ప్రీ-ప్రైమరీ తరగతుల్లో విద్యార్థుల నమోదు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి విద్యార్థి చదవగలిగే స్థాయికి చేరుకునేలా కృషి చేయాలని, ముఖ్యంగా వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి అదనపు బోధన అందించాలని సూచించారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని, మరుగుదొడ్లలో ఎల్లప్పుడూ నీటి సౌకర్యం ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట ఏడీ సోమేశ్వర్, జడ్పీహెచ్ ఎస్ ప్రధానోపాధ్యా యులు లక్ష్మయ్య, ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యా యురాలు రాజమణి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతినెలా 100కు పైగా మొబైల్ ఫోన్ల రికవరీ

**ఈ ఏడాది ఇప్పటివరకు 1.27 కోట్ల విలువైన 794 ఫోన్లు స్వాధీనం**
**గత 30 రోజుల్లోనే 21.76 లక్షల విలువైన 136 మొబైల్ ఫోన్లు రికవరీ చేసిన ప్రత్యేక బృందం**
**అఇఎఖీ పోర్టల్ ద్వారా ఇప్పటివరకు 5075 మొబైల్ ఫోన్లు గుర్తింపు**
**8.12 కోట్ల విలువైన ఫోన్లు బాధితులకు అప్పగింత**

**మీ ఫోన్ పోయిందా? ఆందోళన వద్దు.. అఇఎఖీ పోర్టల్‌తో తిరిగి పొందండి**



**కామారెడ్డి 15:** మొబైల్ ఫోన్ పోయిందని లేదా చోరీకి గురైందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అఇఎఖీ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను సులభంగా తిరిగి పొందవచ్చని కామారెడ్డి జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, భరోసా ఇచ్చారు. ప్రస్తుత డిజిటల్ కాలంలో మొబైల్ ఫోన్ అనేది కేవలం సమాచార సాధనం మాత్రమే కాకుండా బ్యాంకింగ్ వివరాలు, వ్యక్తిగత ఫోటోలు, కీలకమైన డేటాను కలిగి ఉండే అత్యంత ముఖ్యమైన పరికరమని ఆయన పేర్కొన్నారు. ఫోన్ పోగొట్టుకోవడం వల్ల వ్యక్తిగత భద్రతకు, గోప్యతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉన్నందున, జిల్లా పోలీసు యంత్రాంగం మొబైల్ ఫోన్ల రికవరీపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని వివరించారు.బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలనే లక్ష్యంతో ఇన్‌స్పెక్టర్ శ్రీ సంపత్ పర్యవేక్షణలో, ఆర్ఎస్ఐ శ్రీ బాలరాజు మరియు ఐదుగురు కానిస్టేబుళ్లతో కూడిన ప్రత్యేక సాంకేతిక బృందాన్ని (ాజూవఇతిజీశ్రీ ఎవజీఎ) ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈ బృందం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ప్రతి నెల సగటున 100కు పైగా మొబైల్ ఫోన్లను రికవరీ చేస్తూ బాధితుల్లో నమ్మకాన్ని పెంపొందిస్తోందని కొనియాడారు.జిల్లాలో రికవరీల గణాంకాలను వెల్లడిస్తూ.. ఇటీవల నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా గత 30 రోజుల్లోనే ?21.76 లక్షల విలువైన 136 మొబైల్ ఫోన్లను రికవరీ చేశామని, అలాగే ఈ ఏడాది ఇప్పటివరకు సుమారు 1.27 కోట్ల విలువైన 794 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. గత ఏడాది కూడా సుమారు ?3 కోట్ల విలువైన 1,834 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశామని గుర్తుచేశారు.సీఈఐఆర్ (అఇఎఖీ) పోర్టల్ అందుబాటులోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు కామారెడ్డి జిల్లాలో మొత్తం 5075 మొబైల్ ఫోన్లను ట్రాక్ చేసి, గుర్తించి సుమారు ?8.12 కోట్ల విలువైన ఫోన్లను బాధితులకు విజయవంతంగా అప్పగించడం జరిగిందని ఎస్పీ గారు తెలిపారు. ఈ సందర్భంగా మొబైల్ రికవరీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రత్యేక బృందాన్ని ఆయన అభినందించారు.మొబైల్ ఫోన్ పోయిన వెంటనే ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని, కాలయాపన చేయకుండా వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు, దుర్వినియోగం కాకుండా సిమ్ కార్డును బ్లాక్ చేయాలని సూచించారు. అనంతరం అఇఎఖీ పోర్టల్‌లో ఫోన్ ఎఓఇఎ నంబర్‌ను బ్లాక్ చేయాలని కోరారు. పోయిన మొబైల్ ఫోన్ల ద్వారా సైబర్ మోసాలు జరిగే అవకాశం ఉన్నందున, గుర్తుతెలియని లింకులు, అనుమానాస్పద కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.రికవరీ అయిన మొబైల్ ఫోన్లను పొందేందుకు బాధితులు తమ వద్ద ఉన్న సంబంధిత ధ్రువపత్రాలతో జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆర్ఎస్ఐ శ్రీ బాలరాజు (ఫోన్: 8712686114) గారిని సంప్రదించి తమ మొబైల్ ఫోన్లను పొందవచ్చని తెలిపారు.

# జవహార్ నగర్ డంప్ యార్డ్ బాధితులకు ఎంపి ఈటల సంఘీభావం

మొదటిపేజీ తరువాయి...



రాజేందర్ స్వయంగా వచ్చి మద్దతు ప్రకటించారని, కష్టకాలంలో తమకు సంఘీభావం తెలిపినందుకు ఈటల కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి గతంలో మల్కాజిగిరి ఎంపీగా ఉన్న సమయంలో.. జవహర్ నగర్ డంప్ యార్డ్ను ఇక్కడి నుండి పూర్తిగా తరలిస్తామని హామీ ఇచ్చారని, కానీ ఇంతవరకు ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోలేదని పలువురు నేతలు విమర్శించారు. జవహర్ నగర్ మరియు దాని పరిసర ప్రాంతాల ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత ఇప్పుడు ఎంపీ ఈటల రాజేందర్ పైనే ఉందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.ఎంపి ఈటల మాట్లాడుతూ జవహర్ నగర్ డంప్ యార్డ్ బాధితులకు సంఘీభావం తెలుపుతూ, ఈ పోరాటంలో తాను ముందుండి నడుస్తానని స్పష్టమైన భరోసా ఇచ్చారు. రాజకీయ పార్టీలను, జెండాలను పక్కనబెట్టి స్థానిక ప్రజలంతా ఏకతాటిపైకి రావడం అభినందనీయం. ఈ న్యాయమైన పోరాటానికి నా సంపూర్ణ మద్దతు ఉంటుంది. డంప్ యార్డ్ చుట్టూ నివసిస్తున్న వారంతా తెలంగాణ పల్లెల నుండి వలసవచ్చిన నిరుపేదలే. వారి ఆరోగ్యంతో ప్రభుత్వం ఆటలాడుకోకూడదు. డంప్ యార్డ్ వ్యతిరేక ఉద్యమంపై నేను నిరంతరం కొట్లాడుతూనే ఉన్నాను. గతంలో ముఖ్యమంత్రిని కలిసినప్పుడు దీనికి శాశ్వత పరిష్కారం చూపిస్తామని, ఇక్కడ కరెంటు ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు చేస్తామని చెప్పారు. గత వారం కూడా మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడి, గతంలో కుదుర్చుకున్న ఒప్పందాల ప్రకారం పనులు జరగాలని ఆదేశించాను. కానీ పాలకులు, అధికారులు మాట తప్పడం వల్లే నేడు జవహర్ నగర్ పరిసర ప్రాంతాలు మూసీ నది కంటే అధ్వాన్నంగా మారి, ఒక విషవలయాన్ని తలపిస్తున్నాయి. నేటి పాలకులకు ప్రజల బాధలు వినే తీరిక, ఓపిక లేదు. జేఏసీ నేతలు నిరసనకు పిలుపునివ్వగానే అక్రమ అరెస్టులకు దిగడం దుర్మార్గం. అరెస్టులు చేయడం వల్ల సమస్యలు పరిష్కారం కావు. ప్రజాశక్తి ముందు ఎంతటివారైనా తలవంచాల్సిందే. నాపై గతంలో దాదాపు 200 కేసులు పెట్టారు. ప్రజా ఉద్యమాల్లో నడిచిన నాకు ఈ కేసులు, జైళ్లు కొత్తేమీ కాదు. ధర్మం, న్యాయం కోసం ఆకాశమే హద్దుగా పోరాడే తత్వం నాది. నేను ఒక్కసారి రంగంలోకి దిగితే వెనకడుగు వేసే ప్రసక్తే లేదు. కానీ, మన పోరాటం శాంతియుతంగా ఉండాలి, ఎక్కడా ఆస్తులను తగులబెట్టాల్సిన అవసరం లేదు. భయపడే వాళ్లనే భయపెడతారు, మనం భయపడాల్సిన పనిలేదని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు.. గతంలో మీరే ఈ డంప్ యార్డుకు వ్యతిరేకంగా సుప్రీం కోర్టులో కేసు వేశారు. ప్రశ్నించే గొంతుకగా నిలిచారు. ఇప్పుడు మీరే అధికారంలో, సమస్యను పరిష్కరించే స్థానంలో ఉన్నారు. కాబట్టి ఇకనైనా తాత్సారం చేయకుండా వెంటనే పరిష్కారం చూపించండి.జవహర్ నగర్ ప్రజల బాధలను దేశ రాజధానిలో వినిపిస్తాను. రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో ఈ డంప్ యార్డ్ అంశంపై ప్రత్యేకంగా మాట్లాడుతాను. ఇక్కడి నుండి డంప్ యార్డు ను పూర్తిగా తొలగించే వరకు మన పోరాటం ఆగదు. ఈ సమస్యకు ముగింపు పడేంత వరకు నేను మీలో ఒకడిగా ఉంటూ నాయకత్వం వహిస్తాను.. అని ఎంపీ ఈటల రాజేందర్ గారు స్థానికులకు బలమైన భరోసా ఇచ్చారు.

# పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు సంబంధించి తొందర్లోనే శుభవార్త

మొదటిపేజీ తరువాయి...



సమస్యలను పరిష్కరించుకోవడానికి పక్క రాష్ట్రంతో సంప్రదింపులు జరుపుతున్నాం" అని చెప్పారు. "ఈ ప్రాజెక్టులకు సంపూర్ణమైన అనుమతులను సాధించి మహబూబ్‌నగర్ జిల్లాను సస్యశ్యామలం చేసే బాధ్యత తీసుకుంటా. ఢిల్లీకి రాజైనా తల్లికి బిడ్డనే. నేను ఈ పాలమూరు జిల్లా వాడిగా అత్యంత వెనుకబడిన ఈ జిల్లాను అత్యంత అభివృద్ధి చెందిన ఆదర్శవంతమైన జిల్లాగా అభివృద్ధి చేసుకుందాం.." అని జిల్లా వాసులకు పిలుపునిచ్చారు.విద్య, నీటిపారుదల, పారిశ్రామాభివృద్ధికి సంబంధించి ప్రాధాన్యతగా పరిగణించి పాలమూరు జిల్లాలో ట్రిపుల్ ఐటీ, ఇంజనీరింగ్ కాలేజీలు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, ప్రతి నియోజకవర్గానికి ఏటీసీలు తీసుకొచ్చినట్టు తెలిపారు.

"పెట్టుబడులకు సంబంధించి గత ప్రభుత్వాలు అమలు చేసిన విధానాల్లో ప్రజాప్రయోజనాలకు అనుగుణంగా ఉంటే వాటిని మార్చకుండా మరింత మెరుగుపరిచి పాలసీలను తెచ్చాం. పెట్టుబడులను ఆకర్షించడానికి తెలంగాణ రైజింగ్ 2047 విజన్ లక్ష్యాలను నిర్దేశించాం. టూరిజం, ఎనర్జీ, మెడికల్, స్పోర్ట్స్ పాలసీను తీసుకొచ్చాం. తెలంగాణ రైజింగ్ విజన్‌కు అమర రాజా సంస్థ మద్దతుగా నిలవాలి.." అని కోరారు."పారిశ్రామికంగా అభివృద్ధి సాధించడానికి పాలమూరు జిల్లాలో చాలా మంది రైతులు భూములు ఇచ్చారు. పరిశ్రమలు అత్యధిక ఉద్యోగాలు ఈ ప్రాంతం వారికే ఇవ్వాలి. చిన్న సహాయాన్ని కూడా జీవితాంతం గుర్తుపెట్టుకునే ఇక్కడ ప్రజలను అక్కున చేర్చుకోవాలి.." అని కోరారు."వాతావరణంలో శరవేగంగా మార్పులొస్తున్నాయి. ఎల్‌నినో కారణంగా రైతాంగం ఇబ్బందులు పడుతున్నారు. కాలుష్యాన్ని తగ్గించుకుని కాలుష్య రహిత దేశంగా ఈ దేశాన్ని తీర్చిదిద్దాలంటే వాహన కాలుష్యాన్ని నియంత్రించాలి. అందుకు ఈవీ వాహనాలను వినియోగం పెరగాలి.ఈవీ బ్యాటరీలు ప్రాధాన్యత పెరిగింది. ఈ నేపథ్యంలో 32 గిగాబైట్ సామర్థ్యం కలిగిన యూనిట్ అమర రాజా స్థాపించడం సంతోషం. అమర రాజా సంస్థలో 700 ఉద్యోగుల్లో 400 మంది మహిళలు ఉ ఒడటం గర్వకారణం" అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

"పాలమూరు జిల్లాలో నూతనంగా పరిశ్రమను ఏర్పాటు చేసి, స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడానికి ప్రయత్నం చేస్తున్న అమర రాజా యాజమాన్యాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. 1983లో అమర రాజా యాజమన్యం చిత్తూరులో ప్రారంభించి, దాదాపు 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న తరుణంలో బయట రాష్ట్రం, మహబూబ్‌నగర్ జిల్లాలో పెట్టడం మనకందరికీ గర్వకారణం.? అమర రాజా సంస్థ ప్రపంచంతో పోటీపడే సంస్థ. లోకల్ టాలెంట్‌తో గ్లోబల్ సంస్థలతో పోటీ పడుతున్న అమర రాజా సంస్థతో పోటీ పడే సంస్థ ఈ దేశంలో ఏదీ లేదు. చైనా, జపాన్, జర్మనీతో.. కొన్ని అంశాల్లో సౌత్ కొరియాతో పోటీపడుతుంది. దేశాలనే ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్తోంది" అని అమర రాజా సంస్థను అభినందించారు. "ప్రపంచంలో ఎంత అభివృద్ధి చెందిన దేశమైనా, ఈవీ బ్యాటరీలు, ఈవీ వాహనం కావాలన్నా, ఈవీకి సంబంధించిన ఏ ఉత్పత్తయినా చైనా మీద ఆధారపడుతుంది. చైనా లీడర్ ఆఫ్ ఈవీ ప్రొడక్ట్స్. అలాంటి దేశంతో పోటీపడటానికి ప్రయత్నం చేస్తున్న అమర రాజా యాజమాన్యాన్ని ప్రోత్సహించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉ ంది.." అని ముఖ్యమంత్రి గారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు , జూపల్లి కృష్ణారావు , వాకిటి శ్రీహరి , అమర రాజా గ్రూప్ చైర్మన్ గల్లా జయదేవ్ , ఎంపీ డీకే అరుణ , ప్రభుత్వ విప్ యన్నం శ్రీనివాస్ రెడ్డి , ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తోపాటు అధికారులు పాల్గొన్నారు.

# అమెరికాలో టైమ్ సవరణవిధానానికి చెక్ ...

మొదటినీజ్ తరువాయి



ఈ చట్టం వల్ల ప్రజలకు సాయంత్రం పూట ఎక్కువ సమయం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ట్రంప్ ఈబిల్లుపై అతి త్వరలో సంతకం చేయనున్నారు. సూర్యుడు త్వరగా ఉదయించే వేసవి నెలల్లో.. ఉదయం 4 నుంచి 5 గంటలకే ఎండ వచ్చేస్తుంది. ఆ సమయంలో చాలామంది నిద్రపోతుంటారు. చాలా వరకు సమయం నిద్రలోనే వృధా అవుతుంది. గడియారాన్ని ఒక గంట ముందుకు జరపడం వల్ల.. సాయంత్రం పూట సహజమైన సూర్యకాంతిని ఎక్కువ సమయం ఉపయోగించుకోవడానికి అవకాశం ఉంటుంది. అమెరికా, కెనడా, బ్రిటన్, ఐరోపా దేశాలతో పాటు దాదాపు 70కి పైగా దేశాలు ఈ విధానాన్నిపాటిస్తున్నాయి. అమెరికన్లు వేసవి కాలంలో గడియారాలను ఒక గంట ముందుకు జరుపుతారు. దీన్నే 'సెంగ్ ఫార్వర్డ్' అంటారు. శీతాకాలంలో మళ్లీ ఒక గంట వెనక్కి జరుపుతారు. దీన్నే 'ఫాల్ బ్యాక్' అంటారు. ఇలా సమయాన్ని మార్చే విధానాన్ని పూర్తిగా అవేసి.. ఏడాది పొడవునా ఒకే టైమ్ ఉండాలనే ఉద్దేశంతోనే అమెరికా ప్రభుత్వం కొత్త బిల్లును తీసుకువచ్చింది.

# త్వరలో నామినేటెడ్ పోస్టుల భర్తీ

మొదటిపేజీ తరువాయి...



మాట్లాడిన ఉద్దేశం వేరని నాతో అన్నారు. ఖమ్మంలో బీజేపీ, బీఆర్ఎస్ రెండూ కూడా కాంగ్రెస్ వైపు చూస్తున్నాయని అన్నట్లు రేణుక నాతో చెప్పారు.. కానీ ఆ వ్యాఖ్యలపై దుష్ప్రచారం చేశారు' అని తెలిపారు. కూనంనేని మిత్రపక్షం అయినప్పటికీ అక్కడ కాంగ్రెస్ క్యాడర్ కూడా ఉందన్నారు. దానిని కాపాడుకునే ప్రయత్నంలో ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడి ఉంటారని చెప్పుకొచ్చారు. కూనంనేనితో తమకెలాంటి విభేదాలూ లేవన్నారు. స్థానిక గా ఉన్న సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకోవాలని చెప్పారు. ప్రతి చిన్న విషయానికి గాంధీభవన్కు రావటం మానుకోవాలని క్యాడర్కు సూచించారు. నలుగురు ఐదుగురు మినహా అందరు డీసీసీ అధ్యక్షుల పని తీరు బాగుందని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు.

జననినాదం గురువారం 18 జూలై 2026

# మహగావ్ ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరాన్ని పరిశీలించిన మార్కెట్ కమిటీ చైర్మన్

## విద్యార్థినుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి,చైర్మన్

### ఆశ్రమ పాఠశాలలో ముమ్మరంగా రక్త పరీక్షల శిబిరం



**జననినాదం,సిర్పూర్(యు),జూలై 15:** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్ రావ్ బుధవారం సిర్పూర్ (యు) మండల కేంద్ర పరిధిలోని మహాగం ప్రభుత్వ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను హఠాత్తుగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థినుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని (రక్త పరీక్షల కేంద్రం) ఆయన దగ్గరుండి పరిశీలించారు.వైద్య సిబ్బంది విద్యార్థినులకు నిర్వహిస్తున్న పరీక్షల వివరాలను, నమోదవుతున్న ఫలితాలను ఆయన అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్ రావ్ మాట్లాడుతూ:"ఆశ్రమ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన ఆరోగ్యాన్ని అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోంది. విద్యార్థినుల ఆరోగ్యంపై వైద్యులు, ఉపాధ్యాయులు నిరంతరం ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఎవరికైనా అనారోగ్య సమస్యలు తలెత్తితే తక్షణమే స్పందించి తగిన జాగ్రత్తలు, మెరుగైన చికిత్స అందించాలి."విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు ఆరోగ్య పర్యవేక్షణ చేయాలని ఆయన స్థానిక అధికారులను, వైద్య సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వైద్యధికారి ఉదయ్‌కిరణ్, హెల్త్అసిస్టెంట్ నీలకంఠ,స్థానిక సర్పంచ్ సేడ్మెకి జనేరావు, మండల అధ్యక్షులు ఆత్రం శంకర్ రావ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు పెందుర్ గణపత్ రావు, ప్రముఖ నాయకులు బుజెంగ్ రావు, దత్తు లతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, వైద్య సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ యూనివర్సిటీలో ఉన్న సమస్యలపై రాష్ట్ర ఎస్సి, ఎస్టి కమిషన్ చైర్మన్‌కి వినతి పత్రాం


## బక్కి వెంకటయ్య గారికి అందించిన ఎస్సి, ఎస్టి విద్యార్థులు.



డిచ్ పల్లి, తెలంగాణ విశ్వవిద్యాలయం: తెలంగాణ విశ్వవిద్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సి, ఎస్టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య గారు పర్యటించారు. పర్యటనలో భాగంగా విశ్వవిద్యాలయంలో ఉన్న వివిధ అంశాల సమస్యలపై, తెలంగాణ రాష్ట్ర ఎస్సి, ఎస్టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య గారికి, వినతి పత్రాన్ని అందజేశారు, ఎస్సి , ఎస్టి విద్యార్థులు. అలాగే విశ్వవిద్యాలయంలోని ఉన్న సమస్యలను పరిష్కారం చూపాలని విద్యార్థులు తెలియజేశారు. త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని స్పందించారు. హాస్టల్లో హైజిన్ పెంచాలి, ఇంజనీరింగ్ కాలేజ్ లో రెగ్యులర్ పోస్టులు భర్తీ చేయాలి, ప్రవేశాలు తగ్గుతున్నాయి అధికారులు దృష్టి సారించాలి, తరగతుల్లో నాణ్యత పెంచాలి, వివిధ సమస్యలను తెలియజేశారు. తెలుగు అధ్యయన శాఖ ఎస్సీ , ఎస్టీ విద్యార్థులు. రాజు, విజయ్, తిరుపతి, మురారి, తదితరులు పాల్గొన్నారు.

# భూముల రీ సర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధిజూలై 15:** ప్రభుత్వం చేపట్టిన భూముల రీ సర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. బుధవారం జిల్లాలోని భీమారం మండలంలోని మద్దికల్ గ్రామంలో జరుగుతున్న భూముల రీ-సర్వే కార్యక్రమాన్ని మండల తహసిల్దార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మద్దికల్ గ్రామంలో మొత్తం 853 సర్వే నంబర్లలో 4 వేల 810 ఎకరాల విస్తీర్ణం గల భూమి ఉందని, ముగ్గురు లైసెన్స్‌డ్ సర్వేయర్లు, ఒక సర్వేయర్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్, ప్రజాప్రతినిధులు, రైతుల సమక్షంలో సర్వే పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. రీ-సర్వే పనులకు రైతులు సంపూర్ణ సహకారం అందించడం జరుగుతుందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం రీ-సర్వే ప్రక్రియను పకడ్బందీగా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని తెలిపారు. తద్వారా భవిష్యత్తులో భూ వివాదాలకు అవకాశం ఉండదని, స్పష్టమైన వివరాలతో నక్షా రూపొందించడం జరుగుతుందని తెలిపారు.మండలంలోని ఆరెపల్లి గ్రామం, భీమారం మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటైజేషన్ పనులను వేగవంతం చేసి ఎటువంటి ఆలస్యం లేకుండా నిర్ణీత గడువులోగా ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం మండలంలోని అంకుశాపూర్ గ్రామంలోని సమతా అగ్రో ఇండస్ట్రీస్‌ను తహసీల్దార్‌తో కలిసి పరిశీలించి మిల్లింగ్ ప్రక్రియను వేగవంతం చేసి ప్రభుత్వానికి అందించాల్సిన సి.ఎం.ఆర్. బియ్యాన్ని నిర్దేశిత గడువులోగా సరఫరా చేయాలని రైస్ మిల్లు నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన "రీబర్త్" మినీ మూవీ చిత్రీకరణ



**గోదావరిఖని 15:** ఆసవి(యాంఎవ) క్రియేషన్స్ బ్యానర్‌పై అశోక్ వేముల ఆధ్వర్యంలో నిర్మితమవుతున్న "రీబర్త్" మినీ మూవీ చిత్రీకరణ బుధవారం (15-07-2026) సుందిళ్ల గ్రామంలోని స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ చిత్రానికి కథ అశోక్ వేముల, స్క్రీన్ ప్లే మాటలు డైరెక్షన్ కొత్తూరు ప్రసాద్ చారి గారు అందిస్తున్నారు ఈ చిత్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో గౌరవ అతిథిగా పాల్గొన్న గౌరవ సర్పంచ్ ముసుకుల నరేందర్ రెడ్డి గారు క్లాప్ కొట్టి చిత్రీకరణను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, మంచి సందేశంతో రూపొందుతున్న ఈ చిత్రం ప్రేక్షకులను ఆలోచింపజేసేలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నిర్మాత అశోక్ వేముల మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే విలువలు, మనిషి జీవితం పట్ల కొత్త దృక్పథాన్ని ప్రతిబింబించే కథాంశంతో ''రీబర్త్'' రూపొందుతోంది.ఈ కథలోని భావోద్వేగాలు, సస్పెన్స్, సందేశాత్మక అంశాలు ప్రేక్షకులను ఆకట్టుకునేలా దర్శకుడు ప్రత్యేక శ్రద్ధతో చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.ఈ చిత్రంలో అమేజింగ్ స్టార్ అశోక వేముల మరియు జక్కిన శ్రీలత నేత ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.ఈ చిత్రానికి సంగీతనీ వరికుప్పుల యాదగిరి గారు అందిస్తున్నారు ఛాయాగ్రాహకుడు గా (ఆూఖ): దేవా చిత్రీకరిస్తున్నారు, మేకప్ మెన్ అంజిబాబు సాహిత్యం వరికుప్పుల యాదగిరి , మూలశంకర్‌కో-డైరెక్టర్ గా రతన్ కుమార్ ఉన్నారు ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ సత్యనారాయణ గౌడ్, ఉప సర్పంచ్ సదానందం, సదాశివ ఫౌండేషన్ బాధ్యులు శ్రావణ్ కుమార్, లింగమూర్తి, వాసు, సుధాకర్ రావు ప్రముఖ నటీనటులు, నిర్మాతలు, దర్శకులు, సాంకేతిక నిపుణులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపారు. చిత్రం మంచి విజయాన్ని అందుకోవాలని దీవించారు.

# ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధిజూలై 15:** వివిధ అనారోగ్య సమస్యలతో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, మందుల విలువలు, రిజిస్టర్లు, రోగులకు అందిస్తున్న సౌకర్యాలు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వారితో స్నేహపూర్వకంగా మెదలాలని తెలిపారు. వర్షాకాలం అయినందున అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించడంతో పాటు అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ తో కలిసి బెల్లంపల్లి మండల కేంద్రంలో చేపట్టిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. విద్యారంగ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని, అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ నెల 24వ తేదీ లోగా ప్రక్రియ పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా స్పష్టంగా వివరాలు నమోదు చేయాలని తెలిపారు. భూ భారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి విద్యార్థులతో నరిచూని నిబంధనల ప్రకారం పరిష్కరించాలని తెలిపారు. సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించి భూభారతి దరఖాస్తుల పరిష్కార పురోగతిని సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం కాసిపేట మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదులు, భోజనశాల, మూత్రశాలల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వంటశాలను సందర్శించి మధ్యాహ్న భోజనం తయారీకి వినియోగించే నిత్యవసర సరుకుల నాణ్యతను పరిశీలించి ఆహారం తయారీ సమయంలో శుభ్రత నిబంధనలు, నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తిర్యాణిలో గంజాయి విక్రయం.. ముగ్గురు అరెస్ట్



**జననినాదం, తిర్యాణి 15:** తిర్యాణి మండలంలో గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న మహేశ్, కోనేందుకు చెందిన కుర్సింగ్ రాహుల్, మాడవి ప్రశాంత్‌ను అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా వారి వద్ద 16 గ్రాముల గంజాయి, రూ.1,000 నగదు, మూడు సెల్‌ఫోన్లు లభించాయి. వీటిని స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ అశోక్ తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు. గంజాయి వ్యాపారం చేస్తే జైలు తప్పదని, గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, యువత భవిష్యత్తుతో చెలగాటమాడే మాదకద్రవ్యాల వ్యాపారులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా మరింత కట్టుదిట్టం చేశామని చెప్పారు. గంజాయి విక్రయాలు, నిల్వలు, రవాణాపై సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, అక్రమాలకు పాల్పడేవారిపై నిర్దాక్షిణ్యంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఎలక్ట్రికల్ వర్కర్స్ సంఘ భవనానికి స్థలం కేటాయించాలని వినతి

## డిప్యూటీ మేయర్, యాదగిరి సునీల్ రావు



**కరీంనగర్ జూలై 15:** కరీంనగర్ సెంట్రల్ ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావును కలిసి సంఘ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని వినతిపత్రం అందజేశారు. పెరుగుతున్న అద్దె భారం కారణంగా సొంత భవనాన్ని నిర్మించుకునేందుకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో కరీంనగర్‌లో కార్మిక సంఘాల కోసం 'కార్మిక భవన్' నిర్మాణానికి కృషి చేస్తున్నామని తెలిపారు. భవన నిర్మాణానికి అవసరమైన స్థలం కేటాయింపుతో పాటు కార్మికుల ఈపీఎఫ్,ఈఎస్ఐ తదితర సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు దువ్వాసి రాజబాబు, ఉపాధ్యక్షుడు కయ్యం పాపయ్య, ప్రధాన కార్యదర్శి బషీర్ మహమ్మద్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ జిల్లా నార్లాపూర్ పంప్ హౌస్లో ట్రయల్ రన్ ప్రారంభం



**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి15:** నార్లాపూర్ రిజర్వాయర్ వద్ద మొదటి యూనిట్ పంపన్ను విజయవంతంగా నడిపిన ఎత్తిపోతలకు లైన్ క్లియర్ ఇంజినీర్లు కృష్ణా జలాల వారానికి ఒకటి చొప్పున మిగిలిన మూడు పంపులకు వెట్రన్ నిర్వహించాలని అధికారులకు ప్రతిపాదన ఉమ్మడి మహబూ బనగర్ జిల్లా ప్రజల దశాబ్దాల కల పాలమూరు రంగారెడ్డి ఎత్తి పోతల పథకంలో మరో కీలక ఘట్టం ఆవిష్కృతమయ్యింది. నాగర్కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలంలోని నార్లాపూర్ రిజ ర్వాయర్ వద్ద ఈ ప్రాజెక్టులో కీలకమైన ఒకటో నెంబర్ మోటా ర్ యూనిట్1 వెట్ రన్ మంగళవారం విజయవంతంగా పూర్త యింది. దీంతో నార్లాపూర్ రిజర్వాయర్ కృష్ణా జలాల ఎత్తిపో తలకు లైన్ క్లియర్ అయింది. ఇటీవల ఫస్ట్ పంప్ వెట్ రన్ ని ర్వహించే క్రమంలో కొన్ని సాంకేతిక సమస్యలు తలెత్తాయి. దీంతో అప్రమత్తమైన నీటిపారుదల శాఖ అధికారులు, ఇంజనీ రింగ్ నిపుణులు, ఏజెన్సీ ప్రతినిధులతో కూడిన ప్రత్యేక టెక్నిక ల్ టీమ్ రంగంలోకి దిగింది. రాత్రింబవళ్లు శ్రమించి పంపింగ్ సిస్టమ్లోని సాంకేతిక లోపాలను విజయవంతంగా నరిచేశా రు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ నేపథ్యంలోతరువాయి 9లోమొదటి పంప్ ఆన్ చేయడంతో ఎగసిపడుతున్న జలాలు పాలమూరు పూర్తిచేస్తాం రైతుల పాదాలు కడుగుతాం పాలమూరు ఎత్తిపోతలకు ఎన్ని నిధులైనా ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంఅన్నారు.

# ఎన్యూమరేషన్ ఫారంల సమర్పణకు సమీపించిన గడువు

## త్వరితగతిన ఫారంలను బీ.ఏల్.ఓలకు అందజేయాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నిజామాబాద్, జూలై 15 :** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో భాగంగా ఎన్యూమరేషన్ ఫారంల సమర్పణకు గడువు ముగియనున్న నేపథ్యంలో ఓటర్లు త్వరితగతిన తమ ఫారంను బీ.ఎల్.ఓలకు అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. వివరాలను డిజిటలైజ్ చేయాల్సి ఉందన్నారు. అంతేకాకుండా ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెత్/డిలీటెడ్ (ఏ.ఎస్.డీ)ఓటర్ల జాబితాను సైతం రూపొందించాల్సి ఉన్నందున చివరి నిమిషం వరకు వేచి చూడకుండా వెంటదివెంట ఎన్యూమరేషన్ ఫారాలను బీ.ఎల్.ఓలకు అందించాలని అన్నారు. ప్రత్యేకించి నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం పరిధిలోని ఓటర్లు ఫారం అందజేసే విషయంలో తాత్సారం చేయవద్దని సూచించారు. ఎన్యూమరేషన్ ఫారం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే ఓటరు జాబితా నుండి పేరు గల్లంతు అవుతుందని తెలిపారు. ఒకవేళ ఎవరికైనా గత 2002 ఎస్ఐఆర్ వివరాలు తెలియకపోతే సర్కిల్ వారీగా నెలకొల్పిన హెల్ప్ డెస్క్ ను, లేదా బీఎల్ఓలను సంప్రదించాలని సూచించారు. అయినప్పటికీ వివరాలు తెలియని పక్షంలో ప్రస్తుత ఓటరు జాబితా వివరాలు పొందుపరచి ఫారం సమర్పించవచ్చని అన్నారు. అలాంటి వారి పేరు కూడా ముసాయిదా ఓటరు జాబితాలో చేర్చబడుతుందని తెలిపారు. వారికి ఎన్నికల రిటర్నింగ్ అధికారి (ఈ.ఆర్.ఓ) నోటీసు జారీ చేసే హియరింగ్ కు పిలుస్తారని, ఎన్నికల సంఘం నిర్దేశించిన 13 రకాల గుర్తింపు ధృవీకరణ పత్రాలలో ఏదైనా ఒక దానిని చూపిస్తే ఓటరు తుది జాబితాలో పేరు చేరుస్తారని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారం అందజేయాలని కలెక్టర్ సూచించారు. ఈ విషయంలో బూత్ లెవెల్ ఏజెంట్లు క్షేత్రస్థాయిలో ఉంటూ క్రియాశీలక పాత్ర పోషించాలని, ప్రతి రోజు ఓటర్ల నుండి 50 చొప్పున ఫారంలు సేకరించి బీ.ఎల్.ఓలకు అందించేలా చొరవ చూపాలన్నారు. ఈ.ఆర్.ఓలు, ఏ.ఈ.ఆర్.ఓలు కూడా క్షేత్రస్థాయిలో ఉంటూ, ఎన్యూమరేషన్ ఫారంల సేకరణ, వాటి డిజిటలైజేషన్ ప్రక్రియలు వేగవంతం అయ్యేలా పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా అందుబాటులో లేని, చనిపోయిన, శాశ్వతంగా వలస వెళ్ళిన, రెండు చోట్ల ఓటు కలిగిన ఓటర్ల పేర్లను గుర్తిస్తూ పక్కాగా జాబితాను రూపొందించి, వాటిపై బీ.ఎల్.ఏల సంతకాలు తీసుకోవాలన్నారు.